ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# భక్తిసాహిత్యంలో అన్నమాచార్యులు

డాక్టర్ కోష్టు గోవిందరావు
పాఠశాల సహాయకులు,పురపాలక ఉన్నత పాఠశాల, పురుషోత్తపురం,
ఇచ్ఛాపురం, శ్రీకాకుళం
చరవాణి : 76808 43505
Gmail : kostugovindarao@gmail.com

Article Received: 11/04/2026
Article Accepted: 18/05/2026
Published Online: 20/05/2026
DOI:10.53414/Sahithyatharangini.2025.3281

## సారాంశం

తెలుగు సాహిత్యానికి 15వ శతాబ్దంలో విశిష్ట స్థానం కలదు. తెలుగులో కావ్యాలు, పురాణాలు మహోత్కృష్ట దశలో వెలుగులీనుతూ ప్రబంధ రచనకు పురుడు పోసుకుంటున్న వేళ, శృంగార రసరాజం సామ్రాజ్యాధిపత్యం వహిస్తున్న వేళ, వీటి ప్రభావానికి లోనుకాకుండా చంధో అలంకారాలను చూడకుండా జానపద బాణీలలో అలతి అలతి పదాలతో భక్తిరసం పొంగి పొర్లినవేళ కవియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి మీద భక్తి, శృంగార, వైరాగ్య కీర్తనలు పాడి తనకంటూ తెలుగు సాహిత్యంలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాగ్గేయకారుడు అన్నమయ్య. తెలుగు దేశమున భక్తి వ్మిజయ ప్రవర్తకులైన వైష్ణవ కుటుంబములో తాళ్ళపాక వారు ప్రసిద్ధులు. వారిది మధురభక్తి సాంప్రదాయం. నిర్మలమైన భక్తితో దైవసన్నిధిలో నివసించి, రాజస్థానముల ప్రవేశము ఆశించక, ఇహపరముల పట్ల సమభావమును వహించి సంగీత సాహిత్యకర్తలుగా రాశిలోనూ, వాసిలోనూ, ఎన్నదగిన వ్మిజయమును సృష్టించిన మహనీయులు తాళ్ళపాక కవులు.

తాళ్ళపాక కవులలో ప్రథముడు, ప్రసిద్ధుడు తాళ్ళపాక అన్నమాచార్యులు. సంకీర్తనాచార్యునిగా, హరి కీర్తనాచార్యునిగా, పద కవితా పితామహునిగా ప్రసిద్ధుడు. ఈయన 1424`1503 కాలానికి చెందిన వాగ్గేయకారుడు. ఈయన స్వస్థలం కడప జిల్లా తాళ్ళపాక గ్రామం, తల్లిదండ్రులు లక్కమాంబ, నారాయణసూరి, ఈయన భార్యలు తిమ్మక్క, అక్కమాంబ, తిమ్మక్క సుభద్రా కళ్యాణం మంజరీ ద్విపదలో రచిస్తే, అక్కలాంబ కుమారులు ద్వారా తాళ్ళపాక వంశం కవివంశంగా ప్రసిద్ధి చెందినదని చెప్పవచ్చు. అన్నమయ్య తన నూనుగు మీసాల యవ్వనంలోనే అలతి అలతి పదాలతో జానపద బాణీలతో రచనలు చేశాడని సాహిత్యకారుల ఉవాచ, విష్ణువు ఖడ్గమైన నందకం యొక్కఅవతారంగా భావిస్తున్న అన్నమయ్య అంతకుముందు

తెలుగులో లేని సంకీర్తనలను ప్రవేశపెట్టి, వేంకటేశ్వరుని మీద 32 వేల కీర్తనలు పాడి తన భక్తి ప్రపత్తులు చాటుకున్నాడు. అన్నమయ్యకు ముందు కృష్ణమాచార్యుల యొక్క సింహగిరి నరహరి వచనములు కనిపిస్తున్నాయి. కానీ సంకీర్తనా ప్రపంచంలో అన్నమయ్యే మొదటివానిగా చెప్పవచ్చు. భక్తి, శృంగార, వైరాగ్య రాగమాళికలతో ఆ గోవిందుని సప్తస్వరాలతో పూజించిన అన్నమయ్య ధన్యుడు.

**కీలక పదాలు:** సంకీర్తనం, రాగమాలిక, వాగ్గేయకారుడు, మధుర భక్తి, మంజరీ ద్విపద

తెలుగు సాహిత్యానికి 15వ శతాబ్దంలో విశిష్ట స్థానం కలదు. తెలుగులో కావ్యాలు, పురాణాలు మహెూత్కృష్ట దశలో వెలుగులీనుతూ ప్రబంధ రచనకు పురుడు పోసుకుంటున్న వేళ, శృంగార రసరాజం సామ్రాజ్యాధిపత్యం వహిస్తున్న వేళ, వీటి ప్రభావానికి లోనుకాకుండా చంధో అలంకారాలను చూడకుండా జానపద బాణీలలో అలతి అలతి పదాలతో భక్తిరసం పొంగి పొర్లినవేళ కవియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి మీద భక్తి, శృంగార, వైరాగ్య కీర్తనలు పాడి తనకంటూ తెలుగు సాహిత్యంలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాగ్గేయకారుడు అన్నమయ్య. తెలుగు దేశమున భక్తి వ్మజయ ప్రవర్తకులైన వైష్ణవ కుటుంబములో తాళ్ళపాక వారు ప్రసిద్ధులు. వారిది మధురభక్తి సాంప్రదాయం. నిర్మలమైన భక్తితో దైవసన్నిధిలో నివసించి, రాజస్థానముల ప్రవేశము ఆశించక, ఇహపరముల పట్ల సమభావమును వహించి సంగీత సాహిత్యకర్తలుగా రాశిలోనూ, వాసిలోనూ, ఎన్నదగిన వ్మజయమును సృష్టించిన మహనీయులు తాళ్ళపాక కవులు.

తాళ్ళపాక కవులలో ప్రథముడు, ప్రసిద్ధుడు తాళ్ళపాక అన్నమాచార్యులు. సంకీర్తనాచార్యునిగా, హరి కీర్తనాచార్యునిగా, పద కవితా పితామహునిగా ప్రసిద్ధుడు. ఈయన 1424`1503 కాలానికి చెందిన వాగ్గేయకారుడు. ఈయన స్వస్థలం కడప జిల్లా తాళ్ళపాక గ్రామం, తల్లిదండ్రులు లక్కమాంబ, నారాయణసూరి, ఈయన భార్యలు తిమ్మక్క, అక్కమాంబ, తిమ్మక్క సుభద్రా కళ్యాణం మంజరీ ద్విపదలో రచిస్తే, అక్కలాంబ కుమారులు ద్వారా తాళ్ళపాక వంశం కవివంశంగా ప్రసిద్ధి చెందినదని చెప్పవచ్చు. అన్నమయ్య తన నూనుగు మీసాల యవ్వనంలోనే అలతి అలతి పదాలతో జానపద బాణీలతో రచనలు చేశాడని సాహిత్యకారుల ఉవాచ, విష్ణువు ఖడ్గమైన నందకం యొక్కఅవతారంగా భావిస్తున్న అన్నమయ్య అంతకుముందు తెలుగులో లేని సంకీర్తనలను ప్రవేశపెట్టి, వేంకటేశ్వరుని మీద 32 వేల కీర్తనలు పాడి తన భక్తి ప్రపత్తులు చాటుకున్నాడు. అన్నమయ్యకు ముందు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కృష్ణమాచార్యుల యొక్క సింహగిరి నరహరి వచనములు కనిపిస్తున్నాయి. కానీ సంకీర్తనా ప్రపంచంలో అన్నమయ్యే మొదటివానిగా చెప్పవచ్చు. భక్తి, శృంగార, వైరాగ్య రాగమాలికలతో ఆ గోవిందుని సప్తస్వరాలతో పూజించిన అన్నమయ్య ధన్యుడు.

భారతీయ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు విశిష్ట స్థానం కలదు. అన్నమయ్య తన పదాల ద్వారా, గేయాల ద్వారా అనేకమైన కీర్తనలు పాడుతూ, వాటిని ఆ వేంకటేశ్వరునికి అంకితం చేసిన నిస్వార్థ భక్తుడు. తెలుగుదేశమున భక్తి వ్మజయమున రారాజుగా వెలుగొందిన అన్నమయ్య రచనలు శ్రీవెంకటేశ్వర శతకం, అలివేలు మంగమ్మ శతకం, ద్విపద రామాయణం, శృంగార మంజరి తెలుగు రచనలు కాగా వేంకటాచల మహాత్మ్యం, సంకీర్తన లక్షణం వంటి సంస్కృత గ్రంథాలు రచించారు. అదే విధంగా 32 వేల సంకీర్తనలు రచించారు. ఇందులో 12 వేల కీర్తనలు మాత్రమే లభిస్తున్నాయి. ఈ కీర్తనలో వేంకటేశ్వరున్ని భక్తితో కలవడమే కాకుండా వైరాగ్య భావనలతో వేడుకొంటూ శృంగార కీర్తనలతో గోవిందుని ప్రబంధ నాయకునివలె కీర్తించడం అన్నమయ్యకే చెల్లింది.

అన్నమయ్య భక్తి అనన్య సామాన్యమైనది. అతని సంకీర్తనలు ఎంతటి భక్తి పూరితాలో అంతటి ప్రజాదరణ పొందినవని చెప్పవచ్చు. పండిత పామర జనరంజకంగా ఉండడమే కాదు. అన్నమయ్య కీర్తనలు తెలియని, వినని ఆంధ్రుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. అలతి అలతి జానపద పదాలతో భక్తిరసం పొంగినట్లు గోవిందుని కథలను గానం చేయడంలోనూ, వివిధ సందర్భాలకు తగిన విధమైన సంకీర్తనలు రాస్తూ, తన జీవిత పర్యంతs ఆ వేంకటేశ్వరున్ని తన గానామృతంతో లాలించిన భక్త చింతామణి అన్నమయ్య. నవవిధ భక్తి మార్గాలతోనూ హరిని స్తుతించి, స్మరణతోనూ, గానంతోనూ, భజనతోనూ తన భక్తి ప్రపత్తులను తెలుపుతూ తన గాంధర్వగానంతో గోవిందుడినే ఉర్రూత లూగించిన మహనీయుడు అన్నమయ్య. సుప్రభాత సమయాన ఆ సప్తగిరులే కాదు చతుర్దశ భువనాలు సైతం పులకించి పోయేవిధంగా గోవిందుని మేల్కొలుపుతూ

“విన్నపాలు వినవలె వింత వింతలూ!
పన్నగపు దోమ తెర పైకెత్తవేలయ్యా!”

అంటూ హరిని వేడుకోవడం గమనించవచ్చు. ఎందుకంటే స్థితికారకుడైన ఆ హరి ముంగిట తమ విన్నపాలను చెప్పుకోవడానికి ముక్కోటి దేవతలు, ఋషులే కాదు సమస్త మానవావళి ఎదురు చూస్తున్నారనీ, అందుకు ఆ పన్నగం నుండి లేచి భక్తులకు దర్శనమీయవయ్య అంటూ తన స్వామిని మేల్కొలిపిన విధానం కన్నుల పండుగే, ఆ అదృష్టం ఎంతమందికి వస్తుంది. సృష్టిపాలన చూసేవాడి పాలన చూడటం?

అదేవిధంగా బాలకృష్ణుని బాల్యక్రీడలు, అల్లరిని తెలియజేస్తూ...

"చిన్ని శిశువూ చిన్ని శిశువూ!
ఎన్నడూ జూడనమ్మ ఇటువంటి శిశువూ!!"

అంటూ బృందావనంలో బాలకృష్ణుని అల్లరిని మొత్తాన్ని తన కీర్తన ద్వారా మన కళ్ళముందుకు తెచ్చే ప్రయత్నం చేసారు. ఈ కీర్తన కృష్ణుడు చేసిన అల్లరి, యశోద మందలింపు, గోపికల చాడీలు మొదలైన అంశాలను ఎంతో నాటకీయంగా, రసవత్తరంగా తెలియజేస్తూ ముగ్ధభక్తిని ప్రదర్శించాడు అన్నమయ్య. అదే విధంగా యశోదా ముద్దుల పట్టిని స్మరిస్తూ.

"ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు!
తిద్దరాని మహిమల దేవకీసుతుడు!!" అంటూ నవరత్న మాళికా కీర్తన చెపుతూనే

"చేరియశోదకు శిశువితడూ!
ధారుణి బ్రహ్మకు తండ్రియు నితడు!!"

అంటూ ఆ శిశువులోని జగత్ వ్యాపక రూపాన్ని స్మరించడం ఎంతో ఉత్కృష్టంగా ఉంది. ఈ సంకీర్తనలను గమనించినట్లయితే నవరత్నాలు ఏ విధంగానైతే వివిధ రకాలైన, విలక్షణమైన లక్షణాలను కలిగి ఉంటాయో ఆ జగన్నాధుడు కూడా వ్యక్తుల స్వభావాన్ని బట్టి ఆయా రూపాలకు దర్శనమిస్తాడని, భక్త సులభుడైన భగవంతుడు అసురుల పాలిట వజ్రంగా మారుతాడని చెప్తున్నారు అన్నమయ్య. అదే విధంగా యశోద చేతిలో పెరిగి వివిధ లీలా విన్యాసాలు ప్రదర్శన చిట్టి తండ్రి సాధారణ పిల్ల వాడు కాదని, భువనాలనే సృష్టించిన చతుర్ముఖ బ్రహ్మకు తండ్రియని, ఈ సకల చరాచర సృష్టికి అధినాయకుడని, సృష్టిని పాలించే స్థితి కర్తయని చిన్న చిన్న పదాలతో ఎంతో సౌందర్యవంతంగా తెలియజేసాడు అన్నమయ్య. అదేవిధంగా నేడు తిరుపతి అనగానే ముందు గుర్తొచ్చేది శోభాయమానమైన తిరుమల శేషాచలగిరులు, అందులో వెంకట రమణుని ఏడు కొండలు మరింత ప్రత్యేకమైనవి మరియు పవిత్రమైనవి. అటువంటి పవిత్రమైన గిరులలో నెలవైన శ్రీనివాసుని కీర్తిస్తూ

"కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు!
కొండలంత వరములు గుప్పెడువాడు!!" అని కీర్తిస్తూనే

"అదివో అల్లదివో శ్రీహరివాసము!
పదివేల శేషుల పడగల మయమం!!
అది వేంకటాచల మఖిలోన్నతమం!
అదివో బ్రహ్మాదుల కపురూపమం!!
అదివో నిత్యనివాస మఖిలమునులకూ!
అది చూడుడు, అది మ్రొక్కుడూ ఆనందమయము!!"

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

అంటూ ఆ గిరుల వైభవాన్ని ఉన్నతిని పవిత్రతను తెలియజేసాడు అన్నమయ్య. ఎందుకంటే స్వామి వారి దర్శనానికి స్వయంగా బ్రహ్మాది దేవతలే వస్తారని, వారు జరిపించిన ఉత్సవాలే బ్రహ్మోత్సవాలని, పురాణ ప్రతీతి. ఆ గిరులన్నీ సాలగ్రామ నిర్మితాలనీ, ప్రతీ శిలలో నారాయణుడు ఉన్నాడనీ, మునులు, యక్షులు, గాంధర్వులు, నాగులు, సిద్ధసాధ్యులు ఆ కొండల్లో నిత్యం సంచరిస్తూ, తపమాచరిస్తూ గోవిందుని స్తుతిస్తుంటారనీ, భక్త సులభుడైన ఆ కొండల రేడు, కోనేటి రాయుడు కొండలంత వరములు భక్తులకు అనుగ్రహిస్తుంటాడని ఆ ఏడుకొండల స్వామిని కీర్తించాడు అన్నమయ్య. ఆర్తత్రాణ పరాయణుడైన గోవిందుని, భక్తరక్షణలో తనను తాను మరిచిపోయే ఆ తార్ష్యావాహనున్ని అన్నమయ్య వర్ణించిన తీరు, కీర్తించిన విధానం ఎంతో సుమనోహరంగా ఉండడమే కాకుండా భగవంతుడు భక్తితో వసుడని నిరూపించాడు అన్నమయ్య. అదేవిధంగా ఆ అలివేలు మంగాపతిని కీర్తిస్తూ`

“కంటి శుక్రవారము గడియలేడింట!
అంటి అలమేల్మంగ అండనుండే స్వామి!!”

అంటూ ద్వాపర యుగంలో సత్యావిధేయుడైన స్వామి కలియుగంలో అలివేలు మంగమ్మ వశంలో ఆమె దగ్గరే ఉన్నాడని తెలియజేస్తూ భార్యా విధేయుడైన ఆ గోపాలుని మదన గోపాలునిగా, శృంగార పురుషునిగా కీర్తిస్తూ..

“మేలుకో శృంగార రాయ మేటి మదన గోపాల!
మేలుకోవే నా పాల ముంచిన విధానమా!!”

అంటూ ఆ వేంకటేశ్వరుని శృంగారమూర్తిత్వాన్ని, షోడశ కళల వైభవాన్ని తెలియపరుస్తూ, శృంగారంలో రసరాజుగా ఆ వేంకటేశ్వరున్ని అధినాయకున్ని చేసి శృంగార నాయక వర్ణన కావించాడు అన్నమయ్య. అదేవిధంగా అన్నమయ్య యొక్క వైరాగ్య గీతములు ఎంతో ప్రసిద్ధి చెందాడు. తెలుగునాట ప్రతి ఇల్లాలు పాడుకునే లాలిపాటలు, జోలపాటలు, పెండిపాటలు అన్నమయ్య యొక్క పదలాలిత్య ప్రతిభకు నిదర్శనం.

జానపద బాణీలలో పెండ్లిపాటలు, సువ్వి పదాలు, ఏల పాటలు పాడుతూ పండిత పామర జనరంజకమై అందరినీ అలరిస్తాయి. అన్నమయ్య కీర్తనలు పరబ్రహ్మ స్వరూపాన్ని పిపిలీకాది బ్రహ్మ పర్యంతం అందరూ స్వామిని సేవించి, స్తుతించి తరించాలని ఆశించిన భక్తకల్ప తరువు తాళ్ళపాక అన్నమాచార్యులు.

**ఆధారగ్రంథాలు :**

తెలుగు సాహిత్య చరిత్ర ` కొర్లపాటి శ్రీరామమూర్తి
తెలుగు సాహిత్య సమీక్ష ` జి. నాగయ్య

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

అన్నమయ్య సంకీర్తనలు ` టి.టి.డి.
అంతర్జాల కథనాలు.